**91.** ఒక గ్రంథాలయములో **3600** పుస్తకాలు కలవు. అందులో **2/9**వ భాగము ఆంగ్ల పుస్తకాలు. **1/6**వ భాగము తెలుగు పుస్తకాలు, **5/1** భాగము గణితము కాగా మిగిలిన సైన్సు పుస్తకాలు అయిన సైన్సు పుస్తకాలు ఎన్ని ? ( )

1) 600 2) 700 3) 800 4) 900

**92.** $491.315 \div 100 =$ ______ ( )

1) 4.91315 2) 491.31500 3) 49131.5 4) 491315

**93.** గోపాల్ తన తరగతి గదిని అలంకరించడానికి రంగు కాగితాలను సిద్ధం చేసుకున్నాడు. అతనికి **1.6** సెం.మీ. పొడవైన రంగు కాగితాలు కొన్ని కావాలి. అతని దగ్గర మొత్తం **9.6** సెం.మీ. పొడవైన రంగు కాగితం కలదు. ఈ కాగితం నుండి అతనికి కావలసిన కొలత గల ముక్కలు ఎన్ని వస్తాయి ? ( )

1) 5 2) 6 3) 4 4) 7

**94.** **28**మీ. పొడవుగల ఒక ఓడ స్తంభము ఎత్తు **12**మీ. ఆ ఓడ నమూనా తయారీలో ఒక స్తంభము ఎత్తు **9** సెం.మీ. అయిన ఆ నమూనా ఓడ పొడవు ఎంత ? ( )

1) 18 సెం.మీ. 2) 20 సెం.మీ. 3) 21 సెం.మీ. 4) 24 సెం.మీ.

**95.** క్రిందివానిలో త్రిభుజము ఏర్పరచని భుజాలు ( )

1) 3, 4, 5 2) 6, 6, 6 3) 4, 4, 8 4) 3, 5, 7

**96.** ఒక త్రిభుజ వైశాల్యము **220** చ.సెం.మీ. దాని ఎత్తు **11** సెం.మీ. అయిన దాని భూమిని కనుగొనుము (సెం.మీ..లలో) ( )

1) 20 2) 40 3) 10 4) 60

**97.** **ABCD** సమాంతర చతుర్భుజాలలో $\angle DAB = 40^o$ అయిన $\angle ABC$ =? ( )

1) $40^o$ 2) $140^o$ 3) $90^o$ 4) $60^o$

**98.** **ABCD** చతుర్భుజములో కర్ణము **AC = 10** సెం.మీ. మరియు **AC** పై శీర్షములు **B** మరియు **D** నుండి గీచిన లంబములు **5** సెం.మీ. మరియు **6** సెం.మీ. పొడవులు కలిగి ఉన్న **ABCD** చతుర్భుజము యొక్క వైశాల్యము కనుగొనుము. ( )

1) 110 చ.సెం.మీ. 2) 55 చ.సెం.మీ. 3) 165 చ.సెం.మీ. 4) 220 చ.సెం.మీ.

**99.** ఒక వృత్త చాపం యొక్క చివరి బిందువులు ఆ వృత్త కేంద్రం సరేఖీయాలైతే ఆ చాపము ( )

1) అధిక వృత్త ఖండం 2) అర్థవృత్తము 3) వ్యాసము 4) జ్యా

**100.** రెండు అంత్యబిందువులు గలది ( )

1) రేఖ 2) రేఖాఖండము 3) కిరణం 4) కోణం

**101.** ఒక తలంలో మూడు లేదా అంతకన్నా ఎక్కువ సరళరేఖలు ఒకే బిందువు వద్ద ఖండించుకున్నచో ఆ రేఖలు ( )

1) ఖండన రేఖలు 2) మిళితరేఖలు 3) సమాంతర రేఖలు 4) లంబరేఖలు

**102.** ఒక గడియారంలో సమయం **4** గం. అయినపుడు దానలోని ముల్లుల మధ్య ఏర్పడు కోణం ఎంత ? ( )

1) $180^0$ 2) $120^0$ 3) $90^0$ 4) $270^0$

**103.** గడియారంలో సమయం **8**గం॥ అయినపుడు దానిలోని ముల్లుల మధ్య ఏర్పడు కోణం ఎంత ? ( )

1) $180^0$ 2) $120^0$ 3) $240^0$ 4) $270^0$

**104.** ఒక కోణం విలువ $\mathbf{180^0}$ అయిన దానిని ------- అంటారు. ( )

1) పూరక కోణం 2) లంబకోణం 3) అల్పకోణం 4) సరళకోణం

**105.** నిర్ణీత సమితి నుండి ఏ విలువైనా కలిగిన బీజాన్ని ....... అంటారు. ( )

1) చరరాశి 2) స్థిరరాశి 3) శూన్యరాశి 4) మూలకము

LIVEWORKSHEETS